# దీక్షితులు


-యామినీ సరస్వతి

'ఓం నమః శ్శివాయచ శంకరాయచ' చక్కని కంఠం. మధురాతి మధురమైన వేదనాదం. అరుణోదయ వేళలో నగరంలోని ఒక ప్రాంతంలో నిత్యం ఒక యింటిలో వినబడే స్వరం అది. అది భాగ్య నగరం. అది దిల్‌షుక్ నగర్ ప్రాంతం. ఆ ఇల్లు దీక్షితులు గారిది.

దీక్షితులుగారు సచివాలయంలో ఒక మంత్రిగారి కార్యాలయంలో ఉప కార్యదర్శి. బాగా చదువుకున్నవారు. శాస్త్రజ్ఞులు. జ్యోతిషం, వేదం, ఆయుర్వేదం, మంత్ర శాస్త్రంలో విశేష కృషి చేశారు.

''ప్రభుత్వం నాకు అవసరానికి మించినంత జీతం ఇస్తున్నది. మీ జాతకం చూసి చెపితే మీరిచ్చే వందో రెండు వందలో అయిదు వందలో వెయ్యో నాకు అవసరానికి పనికి వచ్చేవి కావు. అవసరానికి అవసరం లేని డబ్బు ఎందుకు. మీరిచ్చే తృణమో పణమో చాలు. అదే పదివేలు. తిరుపతి వేంకటేశ్వరుడు నా ద్వారా మీకు సేయవలసిన సహాయం చేస్తున్నాడు. అంతే దానికి నాకెందుకు డబ్బు!'' అంటారు.

వాళ్లిచ్చింది అలాగే తాంబూలంలో పెట్టి భార్య చేతికి ఇస్తారు. పండ్లు తెచ్చిస్తే వద్దనరు. ''డాక్టరు వద్దకు రోగే వెళతాడు. జబ్బుతో బాధ పడేవాడికి చికిత్స చేసి పంపాలి. కానీ వాడి రోగం సాకు చేసుకుని దోచుకతినడం ధర్మం కాదు. అది సామాజిక న్యాయమూ కాదు. అలాగే జ్యోతిర్వేత్త కూడా! కష్టాల్లో నష్టాల్లో ఉన్న వారే జాతకాలు పట్టుకుని వస్తారు. వారిని పీడించడం వేధించడం ధనం లాగడం న్యాయం కాదు. ధర్మం కాదు. చికిత్సానంతరం రోగి



ఇచ్చిందే డాక్టరుకు జీర్ణమవుతుంది'' అంటారాయన.

★★★

''కానీ యీనాడు అందరూ అలా లేరు''

''అందుకే యీ సంఘం యిలా వుంది''

''ఎలా వుందండి! సుఖంగా వుంది. మంచి భవనాలు కట్టుకుంటున్నారు రమ్యహర్మ్యాలు కట్టుకుని జీవిస్తున్నారు. కార్లు షికార్లు బ్యాంకుల్లో లాకర్లు పొలాలు ఇళ్లు మిద్దెలు మేడలు ఫామ్ హవుసులు విదేశయాత్రలు ఒకటా!'' అన్నాడు ఆవేశంగా అతను.

''రామ్మూర్తీ! అదంతా ఐశ్వర్యం. కాదనను. వారు శాంతిగా సుఖంగా లేరయ్యా! ఎప్పుడు యావ-యీప్ష వుంటుంది. ఆర్థికమైన పుష్టి వుంటుంది అంతే!''

''ఉన్నది పుష్టి మానవులకు అన్నాడు శ్రీకృష్ణుడు. లక్ష్మి ఎవడింట్లో గలగలలాడితే వాడే భాగ్యవంతుడు. వాడే అదృష్టవంతుడు. యోగ్యుడు'' అన్నాడతను.

''అది డబ్బు దాసోహమైన లోకం పలికే మాట. వాళ్లు ఎంత మంది వుంటారు. నూరు కోట్ల భారతీయుల్లో లక్ష కూడా వుండరు''

కూతురు జాతకం మరోమారు చూపించుకుని కుదిరిన పెళ్లి సంబంధానికి ముహూర్తాలు పెట్టించుకున్నాక రామ్మూర్తి వెయ్యి రూపాయలు యివ్వబోతే వద్దన్న తర్వాత జరిగింది యీ సంభాషణ.

''ముహూర్తం పెట్టినందుకు నూటపదార్లు ఇవ్వు చాలు'' అన్నారాయన. గత పదేళ్ల నుంచీ వున్న పరిచయం, దీక్షితులు గారి వ్రత నియమం తెలిసిన రామ్మూర్తి పండ్లు పూలు తాంబూలంలో పెట్టి నూటపదార్లు ఇచ్చారు.

''నూట పదార్లు సంఖ్యా శాస్త్రం ప్రకారం మొత్తం ఎనిమిది అవుతుంది. అది కుజుడి సంఖ్య! దేవతల్లో గణపతి ఎలా ప్రప్రథమ పూజ్యుడో నవగ్రహాల్లో అలా కుజుడు తొలిపూజలు అందుకోవాలి. అందుకుంటే అన్నీ అవిఘ్నంగా జరిగిపోతాయి.'' అన్నారు దీక్షితులు.

కొద్దిసేపు పిచ్చాపాటీ అయ్యాక-''అబ్బాయి ఎక్కడ?'' అని అడిగాడు రామ్మూర్తి.

''కాలేజికి వెళ్లినట్టున్నాడు'' అన్నారు దీక్షితులు.

''అబ్బాయిని మెడిసిన్‌కి పంపుతారా?''


''వాడు డిగ్రీ చేశాక ఎంసెట్ రాస్తానన్నాడు. చేస్తూ కూడా రాస్తానని ముందు చెప్పాడు. కానీ ఇపుడు ఫైనలియర్‌కి వచ్చాడు. చూద్దాం. డిగ్రీ కూడా రానీ అని వూరుకున్నాను.''

''మూడేళ్లూ వ్యర్థమేమో!''

''రామ్మూర్తీ! కాలం మన చేతిలో లేదు. దాని విషయంలో వ్యర్థమేముంది. ఆలస్యమవుతుంది! అంతే! దాంతో కొంపలు మునిగి పోవులే!'' అన్నారు నవ్వుతూ.

రామ్మూర్తి వెళ్లిపోయాడు.

భార్యని కేకేసి తాంబూలం ఇచ్చి, డబ్బు ఇచ్చాడు




దీక్షితులు.

"దీన్ని పోస్టాఫీసులో వేయించు" అన్నారాయన. జాతకాల వల్ల మంత్ర యంత్రాల వల్లా వచ్చే ఆదాయం ఆయన కుటుంబానికి వినియోగించరు. ఆ అవసరమూ లేదు.

ఆమె అవి అందుకుని లోపలికి వెళ్లింది.

అంతలో మరొకరు వచ్చారు. దీక్షితులు కూర్చోమని సైగ చేశారు. కూర్చున్నారు ఆయన. క్షణం తర్వాత జాతకం అందించారు.

"ఏమిటి?" అడిగారు దీక్షితులు

"సమస్య ఏమిటో కనుక్కోండి మీరే!"

చురుకుగా చూశారాయన. అయినా మెల్లిగా నవ్వి అన్నారు. "రోగి తన జబ్బు సమస్య చెబితే పరీక్షించి చికిత్స చేయడం డాక్టరుకి సులువు. అలా కాక డాక్టరే కనుక్కోవాలి అంటే కనుక్కోగలడు. అందుకు కాస్త ఆలస్యమవుతుంది."

"కానివ్వండి. తొందరేముంది?"

"రోగి హృద్రోగి అయితే కొంత ఇబ్బంది" అంటూనే ఆ అమ్మాయి జాతకం పరిశీలనగా చూశాడు. మాట పూర్తి చేసి "యోగ్యురాలు. డిగ్రీ పూర్తయి వుండాలి. అదీ కంప్యూటర్స్ లేదా ఇంజనీరింగ్ విభాగం. వివాహ సమయం వచ్చినట్టే. చతుర్థాధిపతి దశ. సుఖకాలం. శుక్రుడు కూడా అనుకూలంగా నడుస్తున్నాడు. పెళ్లి ప్రయత్నాలు చేస్తున్నారా!"

"దీక్షితులూ! నీ గురించి ఎవరో చెబ్తే ఆ... అనుకున్నా కానీ నువ్వు గట్టివాడివే!" అన్నాడా వ్యక్తి.

ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బవుతూ ఆ వ్యక్తి అలా అనగానే ఆశ్చర్యంగా చూశాడు. తనను దీక్షితులూ అని పలుకరించినందుకు అబ్బురపాటు చెందాడు.

"నేను దీక్షితులూ. నీ క్లాసుమేటు యజ్ఞనారాయణని. ఇంటర్ మీడియట్ ఆఖరి బాచి మనది. తర్వాత త్రీ యియర్ డిగ్రీ కోర్సు వచ్చింది..కాలేజీ వదిలాక మనం కలుసుకోలేదు" అన్నాడతను.

యజ్ఞనారాయణ అనగానే దీక్షితుల మనస్సులో ఆనాటి జ్ఞాపకాలు మెదిలాయి. గుర్తుకి వచ్చాడతను. దీక్షితులు ముఖం వెలిగిపోయింది. "ఏం చేస్తున్నావ్?" అడిగారు.

"ఇపుడు నీ ఎదుట కూచున్నా" అన్నాడతను.

"నువ్వేం మారలేదు"

"నువ్వు మాత్రం! ఆ విభూతి రేఖలు ఆ పిలక ఆ రుద్రాక్షలు పగడాలు ముత్యాలు నవరత్నాల హారం అన్నీ అలాగే ఉన్నాయి!" అన్నాడు యజ్ఞనారాయణ.

"మనం పక్క పక్కనే కూర్చునేవారం. మన తెలుగు మాస్టారు వేంకటేశ్వరరావు గారు ఇద్దర్నీ కలిపి యజ్ఞనారాయణ దీక్షితులు అనేవారు. మధుర రాజుల్లో ఎవరికో గురువు పేరు అది అని చెప్పేరు" నవ్వుతూ అన్నాడు యజ్ఞన్న.

"ఊ..అయితే పెళ్లి సంబంధానికి వచ్చావన్నమాట!" దీక్షితులు అలా అడగ్గానే ఆశ్చర్యపోయాడు అతడు. అవునన్నట్టు తలూపేడు.

"నీ కూతురికి వివాహ సమయం వచ్చిందోయ్. ఈ ఆగష్టు నుంచి వచ్చే మే లోగా ఎప్పుడైనా జరగవచ్చు"

"మరి కొంచం నిక్కచ్చిగా"

"అన్నీ సవ్యంగా కుదిరితే ఈ ఆగస్టులో అయిపోతుంది.! లేదా మార్గశిరం, మాఘం, వైశాఖాల్లో జరగవచ్చు."

"ఖచ్చితంగా తేదీ చెప్పుచూద్దాం."

"చెప్పొచ్చు. ఆ బాధ్యత మనకెందుకు మనం తేదీ సూచిద్దాం. జరిపేవాడు భగవంతుడు. ఆ భారం ఆయనపై వేద్దాం"

"మరి నీ కొడుకు మాట..."

క్షణం ఆగారు దీక్షితులు. "వాడింకా డిగ్రీలోనే ఉన్నాడయ్యా. నాకు సంతానం ఆలస్యంగా కలిగింది. ఒక్కడే. అంతే. అన్నట్టు నీకు? ఉండు! అమ్మాయి జాతకం చూడనీ. ఆ..పుత్రికే.ఒక్కతే కదూ! అన్నదమ్ములు అక్క చెల్లెళ్లు లేని అమ్మాయినే పుత్రిక అంటారటలే!" అన్నాడు.

ఈసారి యజ్ఞన్న ఆశ్చర్యపోలేదు

"నీవు జ్యోతిష ఫలభాగంలో విశేష కృషి చేశావు" అన్నాడు.

"అంతా అమ్మదయ! స్వామి వారి కరుణ! ఆ సమయానికి అలా పలుకుతుంది అంతే!" అన్నాడు దీక్షితులు.

"అన్నీ తెలిసిన వాడికి చెప్పడం ఎందుకు? జాతకం చూశావుగా. నీ కోడలు అవుతుందేమో చూడు" అన్నాడు యజ్ఞన్న.

"ఆ విషయం తర్వాత. ముందు భోజనాలు కానిద్దాం"

"కతికితే అతకదంటారు పెద్దలు"

"మనకు ఏనాడో సంబంధం కలిసింది. స్నేహబంధం కంటే బంధుత్వం ఎక్కువ కాదు! పద" అన్నాడు దీక్షితులు.

★★★

వారం రోజులు గడిచిపోయాయి.

బావమరిది తమ్ముడు ఆఘమేఘాల మీద వచ్చాడు. హాస్పిటల్‌లో చూపించుకున్నాడు. అర్జంటుగా గుండెకి ఆపరేషన్ చేయాలన్నారు వాళ్లు.

"అవును. శస్త్ర చికిత్స జరిగి తీరుతుంది. కుజుడు కోతపెట్టిస్తాడు. నో ప్రాబ్లం. ఆపరేషన్ సక్సెస్ అవుతుంది. నీకింకా ఆయుష్షువుంది" అన్నాడు దీక్షితులు.


"కానీ లక్ష అంటే మాటలా బావా! ఆయుష్షు వుందన్నావు కదా! చికిత్స జరక్కపోయినా బతుకుతాను కదా! మరింక ఆపరేషన్ ఎందుకు?" అన్నాడతను.

"చార్వాకుడిలా తర్కం వద్దు. ఆపరేషన్ జరక్కున్నా బతుకుతావు. నీ ఆయుష్షు డెబ్బయి రెండు! అంత దాకా ఢోకా లేదు. కానీ చూడు! ఇంజనుకు మరమ్మతు జరగాలి! దశాభోగం- కుజ ప్రభావం శస్త్ర చికిత్సను నిర్ధారిస్తున్నాయి అంతే!"

"కానీ డబ్బు ఎలా?"


క్షణం ఆలోచించారు దీక్షితులు "మీ డిపార్ట్‌మెంట్ ద్వారా రికవరీకి పెట్టుకో. సరి


## మళ్లీ చిగురించిన ప్రేమ!



డింపుల్-సన్నీల ప్రేమాయణం ఇవాళ కొత్త కాదు, చాలా కాలంగా వినిపిస్తూ- కనిపిస్తూనే వుంది. అయితే ఇటీవల కొంత కాలంగా ఇద్దరూ ఎడమొహం పెడమొహంగా వుంటున్నారు, ఇద్దరి 'దోస్తీ' బెడిసికొట్టిందేమోనని బాలీవుడ్‌లో అంతా అనుకున్నారు. అయితే మళ్లీ సడన్‌గా ఇద్దరూ చెట్టాపట్టాలేస్కుని కనిపిస్తుండే సరికి షరా మామూలేనన్న మాట అనుకుంటున్నారు. ఓ వైపు పెళ్లీడుకొచ్చిన కుర్ర హీరోయిన్ ట్వింకిల్ ఖన్నా లాంటి కూతుర్ని ఇంట్లో పెట్టుకుని ఇలాంటి 'దోస్తీ'లు ఏం బావుంటాయి చెప్పండి? అని సినీ జనాలు విస్తుబోతుంటే 'ఆ...అవన్నీ మాకు జాన్తానై..' అన్న లెవెల్‌లో చక్కర్లు కొట్టేస్తున్నారు.

-జె.ఎం.






పోతుంది''

''ఇప్పుడు ఎలా? లక్షంటే మాటలా? అక్షరాల లక్ష రూపాయలు. ఏనాడూ పది వేలు దాచి చూచి ఎరగనే! గుండెల్లో మంట అంటే గ్యాస్ట్రిక్ ట్రబులేమో అనుకుని వచ్చాను వంటరిగా. భార్య మెళ్లో నగలూ లేవు అమ్మడానికి'' ''ఆ ఆలోచనలు వద్దు. తేదీ చెపుతా. వెళ్లి ఫిక్స్ చేసుకురా! డబ్బు సర్దుతా నేను''

అతడు సాష్టాంగపడి పోయాడు.

★★★

బ్యాంక్ పాస్ బుక్ పట్టుకుని వెళ్లిన దీక్షితులు దిగ్భ్రాంతి చెందాడు. తన ఎకవుంట్ నాన్ ఆపరేటివ్‌గా మూసేశారు. కానీ తన పాసు బుక్కులో ఎంట్రీలు చూసి వాళ్లు ఆశ్చర్యపోయారు.

''ఇదెవరో మిమ్మల్ని మోసం చేశారండీ! ఒక్క రూపాయి కూడా యిందులో జమ అవలేదు'' అన్నాడు మేనేజరు. ''ఈ సంతకాలు ఎవరివో అన్నీ ఒంటిగీతలు-'' లెడ్జరు కూడా చూపించాడు ఆయన.

దీక్షితులు దిమ్మ తిరిగి యింటికి వచ్చాడు-

భార్యని పోస్టాఫీసు సేవింగ్ బుక్ తెమ్మన్నాడు.

అందులో బాలెన్స్ రెండొందల చిల్లర

మరోషాక్ ఆయనకి.

''పోస్టాఫీసుకు ఎవరు వెళ్తున్నారు?''

''గుణశేఖర్''

చదువురాని భార్యతో ఆయనింకేం చర్చించలేదు. పోస్టాఫీసుకు వెళ్లాడు. అన్నీ సరిగా ఉన్నాయి. డిపాజిట్లు-విత్ డ్రాయల్. కొడుకు తన సంతకం ఫోర్జరీ చేశాడని తెలుసుకున్నాడు.

మౌనంగా ఇంటికి వచ్చారు.

''నగలు యిలా తీసుకుని రా!''

ఆమె బీరువా తెరిచి నగల పెట్టె ఇచ్చింది. అందులో సగానికి సగం నగలు లేవు. గాజులు రెండు జతలున్నాయి! చేయించింది ఇరవై గాజులు. మిగతావి? కంఠాభరణాలు, కాసులపేరు, వంకీదండలు లేవు.

భార్యవైపు ఆశ్చర్యంగా చూశారు.

ఆమె అమాయకంగా చూసింది.

''నగలపెట్టె తాళం చెవి...?'' అడిగారు ఆయన.

''బీరువా తాళాల గుత్తితోనే వుంటాయి కదా!''

''అబ్బాయికిచ్చేస్తుంటావా?''

''వాడు అడిగితే యిచ్చేదాన్ని.''

''ఎందుకు?''

''వాడి బ్రాస్‌లెట్, చెయిన్ అందులోనే వున్నాయి కదా!''

నిట్టూర్చాడాయన.

అక్కడ మిగిలిన నగలు తీసుకవెళ్లి అమ్మేశారు ఏమీ చెప్పకుండా! అరవై ఏడు వేలు వచ్చాయి. ఆఫీసులో లోను తీసుకున్నారు. మొత్తం లక్ష రూపాయలు బావమరిది తమ్ముడికిచ్చాడు. అతడు ఆస్పత్రిలో కట్టివచ్చాడు.

★★★

అప్పుడు తీరిక చిక్కింది-

గుణశేఖర్ గురించి ఆరా తీశాడు. అతడి విలాసాలు వినోదాలు తిరుగుళ్లు రేసులు పేర్లు బ్రాకెట్లు పేకాట క్లబ్బు విషయాలు అన్నీ రెండు రోజుల్లో తెలిశాయి.

తనంత ఎదిగిన కొడుకుని నిలదీయలేకపోయాడు.

తన జాతకం చూసుకున్నాడు.

ఈ రాహుదశలో రవి అంతరం తనకు బాధాకాలం! ఎలా పీడిస్తుందో అనుకున్నాడు. రాహుజపం చేశాడు. రవి జపం చేశాడు. ద్వితీయాధిపతి అయిన రవి తనకు ఆపద రానివ్వలేదు. పంచమ రాహు సంతానంపై దెబ్బకొట్టాడు. రాహు రవి షష్టాష్టకం తనకిలా చేసింది. పుత్రకారకుడైన బృహస్పతి నీచ యిలా ఫలించింది.

తను జ్యోతిర్వేత్త! కానీ నిర్ణేత కాదు.

ఇది విధి నిర్ణయం....తన జాతకంలో సన్యాసయోగం వుంది. ద్వాదశ శని తనని విదేశాలకో వనాలకో పంపాలి. అలాగే యిపుడు ఏలిన నాటి శని..ఇంకెందుకు. త్వరలో తను రిటైరవుతున్నాడు. ఆ బెనిఫిట్స్ అన్నీ శ్రీశైలంలోని అన్న సత్రానికి అందించి శేష జీవితం అక్కడే గడిపితే సరి! తోడు భార్య వుండాలి. నాతిచరామి అంటే నాతి చరితవ్య అన్నాడు కదా! దాన్ని-అగ్నిసాక్షిగా పలికింది-ఎలా భంగపరచడం

ఇక గుణశేఖర్!

వాడి భ్రష్టజాతకం వాడ్నెలా నడిపిస్తే అలా!

ఆయనకో విషయం చప్పున గుర్తొచ్చింది.

తన భార్యకు సిజేరియన్ జరిగే వాడు పుట్టాడు. ఆనాడే కడుపు చించుకుని పుట్టుకొచ్చిన వాడు ఈనాడు కడుపుకోత కల్గించడా! అపుడు లగ్న విషయంలో అనుమానం వచ్చింది. పుట్టిన సమయం తప్పు చెప్పారన్నమాట. జ్యోతిషం తెలిసిన తన మామగారు తన పాండిత్యం తెలిసినవారు కాబట్టి లగ్నం మారేలా సమయం మార్చి చెప్పారు. వాడి చతుర్థం పాడైంది. అందుకే సుఖాలకు దుర్వ్యసనాలకు లోనయ్యాడు. లగ్నం చెడింది. దశమం చెడింది. గుణహీనుడయ్యాడు.

''చింతానాస్తికిలా..?'' అనుకున్నాడాయన.

ఇంకెంత రెండు మూడు నెలలు. అంతే

''పుత్రం మిత్ర వదాచరేత్'' అన్నారు పెద్దలు.

వాడి జీవితం ఎలా సాగుతుందో అలా సాగనీ!

అర్ధాయుష్షు వెధవ!

ఈ జీవితానికి యీ బంధం యింతే!

శ్రీశైల వాసం, మల్లికార్జునుడి సేవ.

అలా అనుకోగానే ఆయన మనస్సు నిశ్చింత అయ్యింది.

భార్యను కానీ కొడుకును కానీ ఒక్కమాట అనలేదు. లౌకికంగా పుత్రుడి యోగక్షేమాలు మంచి చెడ్డలు పరిశీలించని తనకిది తగిన శిక్షే అనుకున్నాడు.

దుర్యోధనుడిని కన్నందుకు ధృతరాష్ట్రుడు శిక్ష అనుభవించాడు. కంసుడ్ని కన్నందుకు ఆయన తండ్రి శిక్ష అనుభవించాడు. తను వారికన్నా అధికుడా! ఆధానలగ్నంలోని దోషం తను అనుభవించాలి అంతే అనుకున్నాడు.

★